

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 20 డిసెంబర్ 2025 5 పేజీలు




### ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో

# ప్రాణ నష్టం నివారించాలి

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

- పాల్గొన్న జిల్లా కలెక్టర్




**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్ట నివారణ ఈనెల 22 వ తేదీన విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలి.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.శుక్రవారం, ప్రకృతి విపత్తుల నిర్వహణకు (మిగతా 2లో)



### గురుస్వాములను శాలువాలతో

# ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే...

**సూర్య ఇందూర్**

శబరిమలై అయ్యప్ప స్వామి పాదయాత్ర నవంబర్ 1వ తేదీ నుండి డిసెంబర్ 14వ తేదీ వరకు భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించబడింది. మొత్తం 44 రోజుల పాటు కొనసాగిన ఈ పవిత్ర పాదయాత్రలో అయ్యప్ప స్వామి దర్శనం సంపూర్ణంగా జరిగింది.ఈ పాదయాత్రను నందకిషోర్ గురుస్వామి, జగదీష్ గురుస్వామి, రాజేందర్ గురుస్వామి, వసంత్ రాజ్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. 10మంది అయ్యప్ప స్వాములు,భక్తులు నియమనిష్ఠలు పాటిస్తూ పాదయాత్రలో పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు.పాదయాత్ర విజయవంతంగా ముగిసిన సందర్భంగా, స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గురుస్వాములకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయ్యప్ప భక్తుల నియమ దీక్ష, భక్తి నిబద్ధతను అభినందిస్తూ తన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ శబరిమలై పాదయాత్ర భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించి, సమాజానికి సద్భావన సందేశాన్ని అందించిందని పాదయాత్రలో పాల్గొన్నవారు పేర్కొన్నారు.





### టీఎన్జీవోస్ తరపున జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌కు

# ఘనంగా సన్మానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగ నిర్వహించిన్నందుకు గాను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం రోజున టిఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి జిల్లా కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో సంఘ నాయకులతో కలసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా ఉద్యోగుల పలు సమస్యలపై విన్నవించగ కలెక్టర్ సానుకూలంగ స్పందించారు. కలెక్టర్ మాట్లాడుతు జిల్లా ఉద్యోగ,ఉపాధ్యాయ,నాలుగోతరగతి ఉద్యోగుల కృషి వల్ల ఎలక్షన్స్ విజయవంతంగా నిర్వహించారాని అందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు, జిల్లా కేంద్ర సంఘ బాధ్యులు కే శివకుమార్, ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, సంయుక్త కార్యదర్శి రమణ కుమార్, పబ్లిసిటీ కార్యదర్శి రాజ్ కుమార్, ఎల్లారెడ్డి తాలూకా అధ్యక్షులు మహిపాల్, దోమకొండ కార్యదర్శి అల్లాడి రమేష్, అర్బన్ ఈసీ మెంబర్ అనుదీప్ రెడ్డి, నరేష్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### పార్టీలకతీతంగా ప్రజలకు

# స్వచ్ఛమైన సేవలు అందించాలి

- ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి

**సూర్య లింగంపేట్**

సర్పంచ్,ఉప సర్పంచ్ ఎన్ని కల్లో గెలుపొందిన అభ్యర్థులు ప్రజలకు స్వచ్ఛమైన సేవలు అందించాలని ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ పై డి ఎల్లారెడ్డి అన్నారు.ఆయన శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని జిఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఎల్లారెడ్డి అసెంబ్లీ నియిజకవర్గ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమానికి హాజరై బిజెపి పార్టీ మద్దతు ఇచ్చిన 21 సర్పంచ్ అభ్యర్థులకు,18 మంది ఉపసర్పంచులకు 102 మంది వార్డు సభ్యులకు షాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపోటములు సహజమని పోటీ చేసి ఓడిన అభ్యర్థులు నిరాశ చంద్వద్దన్నారు.ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్ అభ్యర్థులపై ప్రజలు పెట్టిన నమ్మకాన్ని కాపాడుతూ బిజెపి పార్టీ పేరును బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు.ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తూ మీ యొక్క సేవ గుణం వారిలో (మిగతా 2లో)



### TRESA ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్న

# క్రిస్మస్ వేడుకలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నూతన కలెక్టర్ భవనంలో గల IDOC మీటింగ్ హాల్ లోని రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ TRESA అధ్యక్షులు రమన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి క్రిస్మస్ సెలబ్రేషన్ ఘనంగా జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి TRESA అధ్యక్షులు రమణ రెడ్డి మాట్లాడుతూ జీసస్ ప్రభువైన ఏసుక్రీస్తు ఒక నీతి మార్గంలో నడవాలని ప్రజలందరూ ప్రేమ సంతోషములతో వర్ధిల్లాలని ఆయన తపన పడ్డారని మనుషులందరూ అన్యోన్యంగా కలిసి ఉండాలని కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ బ్రతకాలని ఒక మంచి మార్గం కోసం ఆయన ఈ లోకానికి వచ్చాడని కాబట్టి ప్రతి మనుషుడు కూడా జీవితాన్ని సంతోషమైన జీవితాన్ని మంచి మార్గాన్ని ఎంచుకొని నడవాలని అప్పుడు ఈ ప్రపంచం సుఖశాంతులతో ఉంటుందని అలాగే క్రిస్మస్ శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు. అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ కూడా జీసస్ మార్గంలో సత్యము ఉంది గనుక ప్రజలందరూ మంచి మార్గంలో ఉన్నట్లయితే ప్రజలు సుఖశాంతులతో ఉంటారని అలాగే క్రిస్మస్ (మిగతా 2లో)



# ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్టం నివారించాలి

(మొదటి పేజి తరువాయి)

సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు నిర్వహించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగ ుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు అన్ని శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చు అని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాల్లో విపత్తుల నిర్వహణకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని అన్నారు. ఈ నెల 22 న విపత్తు నిర్వహణపై మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాలు కల్పించామని చెప్పారు. గత వర్షాకాలం జిల్లాలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురిసి, వరదలు సంభవించాయని తెలిపారు. ముందస్తు అప్రమత్తత, స్పష్టమైన ప్రణాళికలు, విపత్తుల అంచనా, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాల సమన్వయ చర్యలు, అధికార యంత్రాంగం, ప్రజల సహకారం తో ఎటువంటి నష్టాలు లేకుండా వరదలను ఎదుర్కున్నామని వివరించారు. మున్ముందు కూడా ఎటువంటి నష్టాలు కలుగకుండా సిద్ధంగా ఉన్నామని అన్నారు. కామారెడ్డి జీఆర్ కాలనీ మరియు కామారెడ్డి పెద్ద చెరువులో ప్రత్యక్షంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. సంబంధిత అన్ని శాఖలు పూర్తి స్థాయిలో పాల్గొని, సమన్వయంతో వ్యాయామాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గారు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పరిశ్రమల శాఖ, అగ్నిమాపక శాఖ, పశుసంవర్ధక శాఖ, సాగునీటి శాఖ, పిహెచ్ఎమ్ఈడీ, పంచాయతీరాజ్, టీజీఎస్పీడీసీఎల్, పోలీస్ శాఖ, రవాణా శాఖ, ఆర్డీవో, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ప్రజలకు స్వచ్ఛమైన సేవలు అందించాలి

(మొదటి పేజి తరువాయి)

ఎల్లప్పుడు నిలుచుండాలన్నారు.అనంతరం విశిష్ట అతిథి జిల్లా ఇంచార్జ్ పట్లోళ్ల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి అంటే బలమైన సిద్ధాంతంగా ఏర్పడినటువంటి పార్టీ అని బిజెపి మద్దతుతో గెలిచిన సర్పంచ్ లంతా ఇతర పార్టీలకు అతీతంగా ప్రజలకు స్వచ్ఛమైన సేవలను అందించి మోడీ నాయకత్వం గ్రామ గ్రామాల్లో కూడా బలపడిందని ఆయన పేరును కాపాడే విధంగా బిజెపి సర్పంచ్ అభ్యర్థులు ప్రజలకు బాధ్యతయుతంగా పాలన అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీరం చిన్న రాజులు,మాజీ ఎంపీ బీబీ పాటిల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, రామ్ రెడ్డి,బాపురెడ్డి, రాజ మోహన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కరిగే రవీందర్ రావ్,అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మహారాజుల, దత్తు రాములు,రామచంద్రం,బిజెపి నాయకులు కార్యకర్తలు,నూతన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## TRESA ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్న క్రిస్మస్ వేడుకలు

(మొదటి పేజి తరువాయి)

శుభాకాంక్షలు తెలియజేశారులి. కలెక్టరేట్ AO ప్రశాంత్ కుమార్ ఈ కార్యక్రమాన్ని లీడ్ చేస్తూ జీసస్ ఈ లోకంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారని తెలియజేశారు.సందేశకులు ఆనంద్ రాజ్ %ూాఎ వశ్రీవష్తీఱఎథ్ఎ% డిపార్ట్మెంట్పా స్టర్ %ూ ఝఎబవశ్రీ% దేవుని సందేశం ఇచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు పి శ్రీనివాస్ రావు కోశాధికారి విజయ్ కాంత్ రావు ఉపాధ్యక్షులు భూపతి ప్రభువు కలెక్టరేట్ సూపరిండెంట్ బాలరాజు అధికారులు %×ఱూజ% లోని అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొని విజంతం చేసినారు.

# ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ

**- అనంతరం ఆర్డీఓ పార్థసింహారెడ్డి కి వినతి పత్రం అందజేసిన బిజెపి , బారసా నేతలు ,**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమార్ పేట్ ఘటనకు నిరసనగా శుక్రవారం తలపెట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల అనంతరం ఈనెల 15వ తారీఖునాడు సోమార్ పేట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పాపయ్య సోదరుడు కురుమ చిరంజీవులు తన ట్రాక్టర్ తో ప్రత్యర్థి బిట్ల బాలరాజు ఇంటి వద్ద ఉన్న మద్దతుదారుల పైకి ట్రాక్టర్ తో దూసుకెళ్లి తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో కేవలం చిరంజీవి మీద మాత్రమే కేసు నమోదు చేసి అతనిని ప్రేరేపించిన వారిపై పోలీసులు కేసు నమోదు చేయడం లేదని గ్రామస్తులతో కలిసి అఖిలపక్ష నాయకులు ఆరోపించారు.ఈ నేపథ్యంలో బందుకు పిలుపునిచ్చి పట్టణంలోని వాణిజ్య వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, దుకాణాలు



బంద్ చేశారు. ప్రధాన రహదారిపై ర్యాలీ చేసి అనంతరం ఆర్డిఓ పార్థసింహారెడ్డికి వినతి పత్రం అందించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమార్పేట్ గ్రామస్తులు,అఖిలపక్షం నాయకులు బిజెపి నాయకులు, మాజీ ఎంపీ, బీబీ పాటిల్, పైడి ఎల్లారెడ్డి , పెద్ద ఎడ్ల నర్సింలు, పట్టణ అధ్యక్షుడు రాజేష్ నరసింహులు బత్తిని దేవేందర్, మర్రి బాలకిషన్, ప్యాలాల రాములు,, బారాస జడ్పిటిసిల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్తా, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

### ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తాం..

**- ఆర్డీఓ పాత సింహారెడ్డి, తహసిల్దార్ ప్రేమ్ కుమార్...**

బాధితులు అందించిన వినతి పత్రం స్వీకరించిన అనంతరం ఆర్డిఓ పార్థసింహారెడ్డి , తహసిల్దార్ ప్రేమ్ కుమార్ లు మాట్లాడారు సోమార్ పేట్ ఘటనపై సంపూర్ణ నివేదికను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని అన్నారు. ప్రభుత్వం ఎటువంటి పక్షపాతం లేకుండా విచారించి, నిందితులు ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుందని వారు పేర్కొన్నారు.

## వర్నిలో నకిలీ నోట్ల కలకలం...

**- కొనసాగుతున్న విచారణ...**

**సూర్య బోధన్**

వర్ని మండలం జలాల్పూర్లో నకిలీ నోట్ల ఘటన కలకలం సృష్టిస్తోంది. గ్రామానికి చెందిన ఓ రైతు తన పంట రుణాన్ని తిరిగి చెల్లించేందుకు స్థానిక బ్యాంకుకు వెళ్లాడు. బ్యాంకులోని క్యాష్ కౌంటర్లో రూ. 500 నోట్లు 417 ఇచ్చాడు.క్యాషియర్ వాటిని నోట్ల లెక్కింపు యంత్రంలో పెట్టగా అందులో కొన్ని నకిలీ నోట్లుగా తేలాయి. దీంతో వెంటనే స్పందించిన బ్యాంకుసిబ్బంది వర్ని పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు సమాచారం. దీనిపై ప్రస్తుతం విచారణ జరుగుతుందని తెలిసింది.



## హైకోర్ట్ జడ్జిని కలిసిన అఖిలపక్ష నాయకులు

**సూర్య,భీమ్గల్**

భీమ్గల్ పట్టణంలో కోర్ట్ మంజూరు చేసిన నేపథ్యంలో శుక్రవారం తెలంగాణ హైకోర్ట్ చీఫ్ జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్ ని భీమ్గల్ అఖిలపక్షం నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో హైదరాబాద్ వెల్లిన నాయకులు కోర్ట్ మంజూరు చేయడం పట్ల మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కోర్ట్ మంజూరు అయ్యిందని, కోర్ట్ ఏర్పాటుకు కావాల్సిన సౌకర్యాలు నాయకులు సమాకూర్చడం ద్వారా కోర్ట్ కు సంబందించిన పనులు ప్రారంభం చెయ్యడం జరుగుతుందని ఈ సందర్బంగా తెలిపినట్టు అఖిలపక్షం నాయకులు తెలిపారు. అనంతరం నిజామాబాదు జిల్లా కోర్ట్ ఇంచార్జి జడ్జి మేడం మాధవి దేవిని అఖిల పక్షం నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కోర్ట్ ఏర్పాటుకు కావాల్సిన భవనం, ఇతర సౌకర్యాలను అఖిల పక్షం ఆధ్వర్యంలో చూస్తామని తెలిపారు. కోర్ట్ మంజూరు అయిన నేపథ్యంలో అన్ని సమకూర్చేందుకు ఏర్పాటు చెయ్యాలని సూచించారు. అక్కడి నుండి భీమ్గల్ మండల వాస్తవ్యులు పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిశారు. భీంగల్ లో కోర్ట్ ఏర్పాటు చేయడం కొరకు సహకరించిన పీసీసీ కి మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోర్ట్ కొరకు తాత్కాలిక భవనం చూసినందున ఓల్డ్ ఎంపీడీఓ భవనం మరమ్మతు కొరకు రూ 15 లక్షలు, కోర్ట్ భవనం కొరకు రూ 5 లక్షలు మంజూరు చేయాలని కోరగా స్పందించిన పీసీసీ నిజామాబాదు జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. మరమ్మతుల కొరకు తక్షణమే 20 లక్షలు మంజూరు చేయాలని సూచించినట్టు సభ్యులు తెలిపారు. శాశ్వత భవనం మంజూరు చేయాలని ఈ సందర్బంగా అఖిల పక్షం సభ్యులు పీసీసీ అధ్యక్షుడిని కోరారు. వీరిని కలిసిన వారిలో అఖిలపక్షం నాయకులు, సభ్యులు ఉన్నారు.

## ఘనంగా అయ్యప్ప ఆరట్టు మహోత్సవం

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలో శుక్రవారం అయ్యప్ప ఆరట్టు మహో త్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని మండలకేంద్రంలోని ప్రజలు,



అయ్యప్ప స్వాములంతా కలిసి ఊరేగించారు. ట్రాక్టర్ పై అందంగా అలంకరించిన మండపంలో స్వామి వారి విగ్రహాన్ని ఉంచి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా శోభ యాత్ర నిర్వహించారు.భక్తి పాటలతో మండలం మారు మ్రోగింది. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకునికి మహిళలు మంగళ హారతులనిచ్చి భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామిని కొలిచారు. స్వామికి చక్రస్నానం చేయించి అభిషేకాలు మంగళహారతులు ఇచ్చారు.ప్రతియేటా కన్నుల పండుగ అయ్యప్ప స్వామి ఆరట్టు మహోత్సవం నిర్వహిస్తుంటామని ఉత్తర శబరిమల అయ్యప్ప స్వామి దేవస్థానం గురుస్వాములు సంగన్న గారి రవి గౌడ్ గురుస్వామి,చంద్రమౌళి గురుస్వామి, సిద్ధ గౌడ్ గురుస్వామి తెలిపారు.అనంతరం భక్తులందరికీ కన్నె గురుస్వామి గిరిధర్ నాయుడు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ శోభయాత్రలో గురుస్వాములు రాజిరెడ్డి గురుస్వామి సతీష్ గురు స్వామి లక్ష్మా గౌడ్ గురు స్వామి, దత్తు గురుస్వామి,శ్రీరామ్ గురుస్వామి, రామారావు గురుస్వామి,పెద్ద సంఖ్యలో కన్నె స్వాములు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## విజయానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానం

**సూర్య బాన్సువాడ రూరల్**

బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామంలోని రాజారామ్ దుబ్బలో నూతనంగా ఎన్నికైన తాడ్కోల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ సాజిద్తో పాటు వార్డు సభ్యులు కలిసి, తమ ఎన్నికల విజయం కోసం సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు శుక్రవారం ఘనంగా సన్మానం నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మ ద్ ఏజాజ్, మొహమ్మద్ రఫీక్, యువనాయకుడు మొహమ్మద్ గౌస్, షేక్ మెయిన్లను పూల దండలు, శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. రాజారామ్ దుబ్బ వార్డు ప్రజల సమక్షంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో, ఎన్నికల సమయంలో పార్టీకి అండగా నిలిచి సహకరించిన నాయకులు, కార్యకర్తల పాత్రను సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ సాజిద్ కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల విశ్వాసానికి తగిన విధంగా గ్రామ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సమిష్టిగా పనిచేస్తామని తెలిపా రు.కార్యక్రమంలో దుబ్బకాలనీ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఏనుగు ఏ పార్టీలో ఉన్నాడో తేల్చుకోవాలి

## -పోచారం భాస్కర్ రెడ్డి

**సూర్య బాన్సువాడ రూరల్**



కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూనే సర్పంచ్ ఎన్నికల్లో ఇతర పార్టీలకు సహకరిస్తున్న ఏనుగు రవీందర్ రెడ్డి అసలు ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం బాన్సువాడలో నిర్వహించిన విలేక రుల సమావేశంలో ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.బాన్సువాడ నియోజకవర్గంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 137 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయని, ఇందు లో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బలపరిచిన 111 మంది అభ్యర్థులు సర్పంచు లుగా గెలుపొందడం కాం గ్రెస్ బలాన్ని చాటుతోందని పేర్కొన్నారు. మరోవైపు, రెబల్స్‌గా పోటీ చేయించిన ఏనుగు రవీందర్ రెడ్డి మద్ద తుతో కేవలం 16 మంది మాత్రమే గెలుపొం దారని, దీంతో నియోజకవర్గంలో ఆయన ప్రభావం ఎంతమాత్ర మేనని స్పష్టమవుతోం దన్నారు.ఏనుగు రవీందర్ రెడ్డి సొంత గ్రామం లోనే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓటమి పాలవడం ఆయన రాజకీయ వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా బాన్సువాడ నియోజకవర్గంలో 40 గ్రామ పంచాయతీల్లో సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకో వడం కాంగ్రెస్ బలమైన సంస్థాగత శక్తిని సూచిస్తోందని తెలిపారు.బీర్కూర్‌లో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గెలిస్తే అక్కడికి వెళ్లి ఏనుగు రవీందర్ రెడ్డిని సన్మానిం చడం హాస్యాస్పదమని, బాన్సువాడ నియో జకవర్గంలో బీఆర్ఎస్, బీజేపీ బలపరిచిన అభ్యర్థుల కుఆయన  బహిరంగంగా సహకరిం చారని ఆరోపించారు.పార్టీ అధిష్టానం బాన్సువాడ నియోజకవర్గానికి రావద్దని ఆదేశించినప్పటికీ ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని ప్రశ్నించిన పోచా రం భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే ఇతర పార్టీలకు అనుకూలంగా వ్యవ హరిస్తున్న ఏనుగు రవీందర్ రెడ్డి తాను ఏ పార్టీ లో ఉన్నా డో తేల్చుకుని ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోచారం బలపరిచిన సర్పంచులు ప్రజలకు అండగా నిలిచి గ్రామాల అభివృద్ధికి నిజాయి తీగా పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు ఎర్వల కృష్ణారెడ్డి, మోహన్ నాయక్, ఎజాజ్, పిట్ల శ్రీధర్, జంగం గంగాధర్, లింగం, ఉదయ్, శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

### యూరియా బుకింగ్ మొబైల్ యాప్ ను

## సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**




రైతుల సౌలభ్యం కొరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ నూతనంగా యూరియా బుకింగ్ మొబైల్ యాప్  ద్వారా రైతులకు అవసరమయ్యే ఎరువుల వివరాలను తెలుసుకునేందుకు, ఎరువుల లభ్యత వివరాలు తెలుసుకునేం దుకు ఎంతో ఉపయోగపడుతుందని, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని తిప్పాపూర్ సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో సొసైటీ సీఈఓ లకు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు, రైతులకు మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు. మొబైల్ యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా పక్కదారి పట్టకు ండా అర్హులైన రైతులకు అందుతుందని, రైతులు వేసిన పంటలకు అనుగు ణంగా ఆయా పంటలకు సంబంధించిన ఎరువుల వివరాలను తెలుసుకో వచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ అపర్ణ, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినోద్ కుమార్, లతా, రజిత, సొసైటీ సీఈఓ వీరమల్లు శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## వేల్పూర్ మండలంలోని ఉప సర్పంచ్ లు వీరే

**సూర్య వేల్పూర్**

మూడో విడతల భాగంగా స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచి లను ఎన్నుకోవడం జరిగింది.ఇందులో భాగంగా వేల్పూర్ మండలంలోని ఉపసర్పంచ్ ల వివరాలు ఇలా ఉన్నాయి. సర్పంచ్ తో పాటు చెక్ పవర్ ఉండటంతో ఉప సర్పంచి కు ప్రాధాన్యత ఎక్కువగా ఉండటంతో ఉపసర్పంచ్ ఎన్నిక రసవత్తంగా సాగాయి.అంక్సాపూర్ నేరెళ్ల రాజేశ్వర్, పోచంపల్లి వెంకట రాజాగౌడ్, అక్లూర్ సురేందర్, హనుమాన్ నగర్ అల్లేపు మణికంఠ, అమీనాపూర్ పాకాల స్వామి, కుకునూరు ఎ డి రమేష్ ,లక్కోర ఆత్మారం, కోమనూపల్లి నరేష్, కొత్తపల్లి నూతుల కృష్ణ రెడ్డి, పచ్చల నడుకుడ రఘుపతి, పడగల్ నరేందర్, రామన్న పేట గౌరీ నవీన్ ,శాయంపేట నవీన్, వేల్పూరు చిన్న బాలయ్య, వెంకటపూర్ నరేందర్, వాడి లింబాద్రి, జానకంపేట వినోద్, మోతే పరం జ్యోతి కుమార్,లు ఉప సర్పంచ్ లు గా ఎన్నికయ్యారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్

**- 18 స్థానాల్లో కాంగ్రెస్‌కు 6, బారాసకు 5, స్వతంత్ర 4, బిజెపి 3 స్థానాలు కైవసం.**

**సూర్య వేల్పూర్**

స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ ఆరు స్థానాలను కైవసం చేసుకుంది. మండలంలోని కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను ప్రజల ముందుకు తీసుకెళ్లి తమదైన శైలిలో ప్రచార శైలి కొనసాగించిన అభ్యర్థులు ఆరు స్థానాలను కైవసం చేసుకున్నారు .ఇప్పుడున్న ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయడానికి ముందున్నందున గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని కాంగ్రెస్ లో గెలిచిన స్థానిక నాయకులు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో ఐదు స్థానాలను కైవసం చేసుకుంది. వీరు గెలుపొందిన అనంతరం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిశారు. గెలిచిన వారిని ఆయన అభినందిస్తూ వారిని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా దృష్టి పెట్టలని వచ్చే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో మరిన్ని సీట్లతో ముందుకు వెళ్లాలని గెలిచిన వారికి సూచించారు. అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసిన వారు నాలుగు సీట్లను కైవసం చేసుకున్నారు.వీరు మరో కొద్ది రోజుల్లో మీరు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉందని అంటున్నారు. ఎందుకంటే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున నిధుల విడుదల చేయడంలో ఆలస్యం ఉండదని కావున కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమై ఉన్నట్లుగా సమాచారం. అలాగే బిజెపి పార్టీ స్థానిక ఎన్నికల్లో రెండు సీట్లను కైవసం చేసుకుంది. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో మూడు స్థానాల్లో విజయ డంక మోగించారు.

## యూరియా సరఫరా ఇక ఆన్లైన్లోనే

**సూర్య వేల్పూర్**

యూరియా పంపిణీ కోసం ఇప్పటికే ప్రభుత్వం ఈపాస్ విధానాన్ని ప్రవేశపెట్టి మొబైల్ యాప్ ను కూడా అందుబాటులోకి రైతులకు తీసుకురానుంది. రైతులు సొసైటీ కేంద్రాలకు వెళ్లకుండానే మొబైల్ ద్వారా బుక్ చేసుకుంటే యూరియా రైతుకు లభించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇట్టి విధానాన్ని ఈనెల 20 నుంచి ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి గురువారం వీడియో కాన్ఫరెన్స్లో వివరాలను వెల్లడించారు. జిల్లాలోని అన్ని మండలాల రైతు వేదికలలో వీసీ వ్యవసాయ అధికారులు డీలర్లు హాజరై ఆన్లైన్ లో యూరియా పొందడంపై శిక్షణ తీసుకున్నారు. దీనివల్ల యూరియా పక్కదారి పట్టకుండా ఉంటుందని రైతులు ఇంటి వద్ద ఉండి బుకింగ్ చేసుకుని వాడుకోవచ్చని సూచించారు. ఫోన్ నెంబర్ ఆధార్ పట్టా పాస్ బుక్ పంట వివరాలు ఎంటర్ చేసినట్లయితే పంటకు తగినట్లుగా కావలసిన బస్తాలను కేంద్రాలలో కొనుగోలు చేయవచ్చని తెలిపారు. దీనివల్ల పెద్ద రైతులు చిన్న రైతులు సమానంగా యూరియా పొందే అవకాశం ఉందని అన్నారు. ఎంపిక చేసుకున్న సొసైటీ డీలర్ షాపునకు బుకింగ్ ఐడి పంపినట్లయితే వాహనం ద్వారా ఇంటికి పొలానికి యూరియా బస్తాలు సరఫరా చేస్తారని సూచించారు. ఇతర ఎరువులు కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు.

## యూరియా పంపిణీ పై ప్రత్యేక మొబైల్ యాప్

**సూర్య మోపాల్**

వ్యవసాయ రంగంలో వస్తున్న శాస్త్ర, సాంకేతికత వినియోగం, యూరియా పంపిణీ ప్రత్యేక మొబైల్ యాప్ అమలు పై అవగాహన కల్పించినట్లు జిల్లా వ్యవసాయాధికారి వీర స్వామి తెలిపారు. మోపాల్ రైతు వేదికలో యాప్ పని తీరుపై రైతులకు వీసీ ద్వారా ప్రధాని మోదీ వివరాలు వెల్లడించినట్లు తెలిపారు. వాట్సాప్ ఛానల్ ద్వారా రైతులకు సమాచారం తెలిపామని, యూరియా కొనుగోలులో ఈ -పాస్ విధానం, ల్యాండ్ రికార్డుల ఆధారం గా సరఫరా చేస్తామన్నారు. ఎరువుల పక్కదారి పట్టకుండా చర్యలు ఉంటాయన్నారు. యాప్ ను. ఈ నెల 20న పైలట్ ప్రాజెక్టు కింద ప్రారంభిస్తారని, ఇంటి నుంచి యూరియా బుకింగ్ చేసుకోవచ్చన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన బిజెపి నాయకులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన 20 మంది బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సమక్షంలో శుక్రవారం బిఆర్ ఎస్ లో చేరారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హనుమంత్ రెడ్డి సర్పంచ్ సాయగౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు బిఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బిజెపి సీనియర్ నాయకుడు ముదాం శ్రీనివాస్, బాలరాజు, ఎర్రోళ్ల మల్లేశం, మహిపాల్, మన్నే రాకేష్, కోడూరి రవీందర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సుస్థిర వ్యవసాయము పద్ధతులు

**సూర్య వేల్పూర్**



ఈరోజు వేల్పూర్ మండలంలోని పడగల్, అక్లూర్ గ్రామాలలో సుస్థిర వ్యవసాయ కేంద్రం వారు రైతులకు డిఎస్ఆర్ పద్ధతి గురించి అవగాహన కల్పించి డ్రం సీడర్ పద్ధతిలో మరియు వేదచల్లుట పద్ధతిలో వేసిన వరిని సందర్శించారు. పంట కలుపు యజమాన్య చర్యల గురించి రైతులకు చెప్ప డం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, మరియు ఏఈఓ సాయిరాం మరియు సుస్థిర వ్యవసాయ కేంద్రం ప్రాజెక్ట్ మేనేజర్ ఉదయ్, అగ్రోనామిస్ట్ శివ సాయి కృష్ణ, జూనియర్ అగ్రోనమిస్ట్ భార్గవ్, మరియు సి ఆర్ పి లు చింత శ్రీనివాసు, నోముల మహేందర్, శ్రీకాంత్ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## ముచ్చటగా మూడోసారి వార్డు సభ్యుడిగా

**సూర్య వేల్పూర్**



మండలంలోని అంక్సాపూర్ గ్రామానికి చెందిన బుట్టి మధు ముచ్చటగా మూడవసారి వార్డు సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈయన ప్రజాసంక్షేమ కార్యక్రమాలపై ఎంతో శ్రద్ధ చూపి ప్రజల మన్ననను చురగున్నాడు. 2013లో వార్డు సభ్యుడిగా కొనసాగుతూ వార్డు అభి వృద్ధి కార్యక్రమాలు చేయించారు. తదనంతరం 2019 లో కూడా వార్డు సభ్యుడిగా కొనసాగుతూ ప్రజల లో ఒకడిగా ముందుకు వెళ్లాడు. ఇప్పుడు 2025లు మళ్ళీ మూడోసారి ఏకగ్రీవంగా వార్డు సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈయన చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఇతని గెలిపిస్తాయని ప్రజలు తెలిపారు. ఈయన న్యాయవాదిగాను కొనసాగుతూ జర్నలిస్టుగా పనిచేశా రు. ఈయన అనుభవాలే వార్డు సభ్యుడిగా గెలవడానికి ఈయన సేవా కార్యక్రమాలు దోహదపడుతున్నాయి అనేది తెలుస్తుంది.

## విద్యుత్ షాక్ తో మహిళ మృతి

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్ద కొడప్ గల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తగిలి మహిళా మృతి  చెందింది. స్థానికు లు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన పురి మోహిని 24 సంవ త్సరాలు అనే మహిళ శుక్రవారం ఉదయం తన ఇంటి లో బట్టలు పిండి ఆరేస్తుండగా విద్యుత్ శాఖ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. మృతురాలి కి ఒక కుమారుడు ఉన్నాడు. మృతురాలి తల్లి గిరి ఉషా బాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

# సోమార్ పేట్ ఘటన పై బంద్ పాటించిన వ్యాపారస్తులు

## - నిందితులపై కేసులు నమోదు చేయాలి -అఖిలపక్ష నాయకుల డిమాండ్...!

సూర్య,ఎల్లారెడ్డి




ఎల్లారెడ్డి మండలం లోని సోమార్ పేట గ్రామ మహిళలపై ట్రాక్టర్ దాడి ఘటనలో బాధ్యులైన వ్యక్తులతో పాటు దాడికి ప్రేరేపించిన వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేయాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డి మండలంలోని సోమార్ పేట గ్రామంలో గత సోమవారం సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థి బిట్ల బాల్ రాజ్ ఇంటిపై ట్రాక్టర్ తో దాడి చేసిన ఘటనలో నిందితులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణ బంద్ కు పిలుపునివ్వడంతో శుక్రవారం వ్యాపారులు పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు అనంతరం అఖిలపక్షం నాయకులు ఆధ్వర్యంలో పట్టణంలో ప్రధాన వీధుల గుండా బైకులపై ఎల్లారెడ్డి ర్యాలీ చేపట్టారు దాడి చేసిన నిందితులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి, రాష్ట్ర జెడ్పిటిసిల ఫోరం ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి లు మాట్లాడుతూ ఎల్లారెడ్డి మండలం సోమార్ పేట గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు జరిగిన తర్వాతి రోజూనే నూతనంగా ఎన్నికైన ఆ గ్రామ సర్పంచ్ కురుమ పాపయ్య తమ్ముడు కురుమ చిరంజీవి ఉద్దేశపూర్వకంగా సర్పంచ్ గా ఓడిపోయిన అభ్యర్థి బిట్ల బాలరాజు కుటుంబ సభ్యులు, ఇతర మహిళలపై దాడి చేశారన్నారు. అకారణంగా ట్రాక్టర్ తో ఢీ కొట్టిన ఘటనలో కేవలం కురుమ చిరంజీవి మీద మాత్రమే పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఈ ట్రాక్టర్ దాడి ఘటనకు ప్రేరేపించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా తో పాటు ఇతర వ్యక్తులపై సైతం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో గాయపడిన క్షతగాత్రులు హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, చికిత్స పొందుతున్న వారికి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించాలని, అలాగే ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా అఖిలపక్ష బందుకు పట్టణ వాణిజ్య వ్యాపార సముదాయా లతో పాటు, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, సోమార్ పేట్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరీక్షల కోసం విద్యార్థులను సన్నద్ధం చేయాలి

### -శెట్పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ

సూర్య,లింగంపేట్




పరీక్షల కోసం విద్యార్థులను సన్నద్ధం చేయాలని శెట్పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ అన్నారు.ఆమె శుక్రవారం ప్రైమరీ లెవెల్ కాంప్లెక్స్ మీటింగ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శెట్పల్లి కాంప్లెక్స్ కు హాజరైనారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులకు తప్పని సరిగా ఎఫ్ఆర్ఎస్ తీసుకోవాలని తెలపడం జరిగిందనారు. ఫండ మెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి,మధ్యస్థ పరీక్ష యొక్క ఫలితాలు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థులను ఎఫ్ఎ 3 పరీక్ష కోసం విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు.వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో జరిగే ప్రాథమిక అబ్యాస అధ్యయన పరీక్ష కోసం 3వ తరగతి విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు.దాని గురించి యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకుని మాక్ టెస్టులు నిర్వహించాలని పేర్కొన్నారు.దీని గురించి ఉపాధ్యా యులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సమావేశం లో ఆర్పీలు అఖిల్,రాములు,రంజిత్ కుమార్, విజయ లక్ష్మి ఆయా పాఠశా లల ప్రధానోపాధ్యాయులు ఫణి కుమార్ రాజ్,నాంపల్లి, కృష్ణ,గోవర్ధన్ లాల్, రాజేందర్,శ్యామల ఉపాధ్యాయులు రమేష్ కుమార్,రజిని ప్రియ సర్దార్, పవన్,వనిత, పర్వయ్య,రజిని,రమాదేవి అలాగే సిఆర్పీ పడమటి రాజు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులు తగు జాగ్రత్తలు పాటించాలి

సూర్య- బిక్కనూర్

మొక్కజొన్న రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏడిఏ అపర్ణ మొక్కజొన్న రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామ శివారులో మొక్కజొన్న పంటలను ఆమె వ్యవసాయ అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న అధిక దిగుబడి రావాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మొక్కజొన్న రైతులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే స్థానిక వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినోద్ కుమార్, లతా, మాజీ రైతు బందు అధ్యక్షుడు తక్కల్ల బాపురెడ్డి రైతులు ఉన్నారు



## "బీమా వ్యాపారానికి ఎఫ్ డీ ఐ లు అవసరం లేదు'

### - ఎంప్లాయీస్ యూనియన్ సౌత్ సెంట్రల్ జోన్ అధ్యక్షుడు సతీష్

సూర్య కామారెడ్డి టౌన్




జీవిత బీమా అంటే నమ్మకమని, దానికి 100 శాతం విదేశీ పెట్టుబడి, రాకెట్ టెక్నాలజీ అవసరం లేదని ఇనెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐసీఈయూ) సౌత్ సెంట్రల్ జోన్ అధ్యక్షుడు పి.సతీష్ అన్నారు. ఎల్బీసీ కామారెడ్డి శాఖలో ఏర్పాటు చేసిన ఏజెంట్ల చైతన్య సమావేశంలో సతీష్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం స్వదేశీ నినాదంతో బీమాలో వంద శాతం ఎఫ్డిఐ లను ఆహ్వానించడం శోచనీయమ న్నారు. భారతదేశ ప్రజలు చాలా తెలివైన వారని, దేశ ఆర్థిక వ్యవస్థకు దన్నుగా ఉన్న ఎల్ఐసినే నమ్ముతారన్నారు. 15 లక్షల మంది ఎజెంట్లు, సిబ్బంది బ్రాండ్ అంబాసిడర్లుగా రూ.57లక్షల కోట్లకు ఎల్ఐసీ చేరింద న్నారు. యువత కోరుతున్న యూలిప్, టర్మ్, సిప్ పాలసీలు ఎస్ఐఐసీ వద్ద ఉన్నందున వాటినే విక్రయించాలని సూచించారు. వందశాతం విదేశీ పెట్టుబడి కంపెనీలు ఏదైన అంతర్జాతీయ సంక్షోభం వస్తే కంపెనీలు మూసివేస్తాయని గత అనుభవాలున్నందున, ఎస్ఐఐసీ ఏజెంట్లు ప్రజలకు వాస్తవాలు వివరించాలన్నారు. ఎల్ఐసీ కామారెడ్డి బ్రాంచి మేనేజర్ ఎస్. కృష్ణమోహన్, ఐసీఈయూ సికింద్రాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి డిఎస్ రఘు, ప్రతినిధులు మల్లారెడ్డి, అనిల్ కుమార్, రాములు, జావీద్, కామారెడ్డి శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.రమేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ కుంగపు డో బ్లాక్ బెల్ట్ ఛాంపియన్ షేక్ అక్బరుద్దీన్ కి సన్మానం

### - బిబి 10,000 రూపాయల బహుమానం అందజేసిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

సూర్య కామారెడ్డి టౌన్




కామారెడ్డి పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ పేద కుటుంబానికి చెందిన తాజుద్దీన్ కుమారుడు అక్బరుద్దీన్ అతి చిన్న వయసులోనే ననేషనల్ కుంగపు డో బ్లాక్ బెల్ట్ ఛాంపియన్ షేక్ అక్బరుద్దీన్ కి సన్మానం చేసి 10,000 రూపాయల బహుమానం అందజేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,అలాగే బ్లాక్ బెల్ట్ రెండవ బహుమతి మూడవ బహుమతి,ఆయస్ సిద్ధిఖ, అయాజ్ అరఖాన్,ప్రతి ఒక్కరికి అక్షరాల 2000/- చొప్పున ఇచ్చారు వారు మాట్లాడుతూ మన కామారెడ్డి అబ్బాయి నేషనల్ ఆడడం చాలా అదృష్టకరమైన విషయం తెలియజేశారు ఈ కార్యక్రమంలో, తాజా మాజీ కౌన్సిలర్లు,జాహెరా బేగం, జూలూరి సుధాకర్, సలీం, తాటి ప్రసాద్, సాయిబాబు, రంగా రమేష్ గౌడ్, వేణుగోపాల్,డబల్ బెడ్ రూమ్ అధ్యక్షులు తాజుద్దీన్, అధ్యక్షులు రాజు, సెక్రటరీ హైమద్, జాయింట్ సెక్రటరీ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## అడవి అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

సూర్య రాజంపేట



అడవులు మన జీవనానికి ఊపిరిలాంటివని, నిర్లక్ష్యం వల్ల జరిగే అడవి అగ్నిప్రమాదాలు వన్యప్రాణులు, పక్షులు, అడవి సంపదతో పాటు మానవ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతాయని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో హద్దుగుండు తండా, ఎల్లారెడ్డిపల్లి, గుండారం గ్రామాల్లో అడవి అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అడవుల్లో బీడీ, సిగరెట్ మంటలు పడేయడం, చెత్త లేదా పంట అవశేషాలు కాల్చడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని వివరించారు. అగ్నిప్రమాదాలు జరిగితే వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి సయ్యద్ బాబా, బీట్ ఆఫీసర్ బాలరాజు, అటవీ సిబ్బంది, నూతన గ్రామ పాలకవర్గం పాల్గొన్నారు. ఈ విషయాన్ని అటవీ క్షేత్రాధికారి రమేష్ (కామారెడ్డి) తెలిపారు.

## మహిళా అదృశ్యం

### - కేసు నమోదు చేసిన ఎస్సై బొజ్జ మహేష్

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మండలం సోమార్పేట్ రోడ్డు వద్ద గల డబుల్ బెడ్ రూమ్ కాలనీకి చెందిన హరిత , అనిల్ దంపతులకు ఇద్దరు కొడుకులు సంతానం ఇరువురు భార్యాభర్తలు గత కొన్ని రోజుల నుండి చిన్న చిన్న విషయాలకు గొడవలు పడుతున్నారు. ఈ నెల 18 నాడు కూడా ఉదయం పూట ఇరువురు భార్యాభర్తలు ఏదో చిన్న విషయం గొడవపడినారు. ఆ తర్వాత అదే రోజు 10:30 గంటలకు హరిత బయటకు వెళ్లి వస్తానని ఇంట్లో నుంచి వెళ్లి సాయంత్రం అయినా కూడా ఇంటికి తిరిగి రాలేదని తనకోసం ఎక్కడ వెతికిన తన ఆచూకీ దొరకకపోవడంతో ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో , హరిత భర్త అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ కుమార్ తెలిపారు.

## నూతన సర్పంచ్కు ఘన సన్మానం

సూర్య రాజంపేట



రాజంపేట మండల కేంద్రంలో నూతన ంగా ఎన్నికైన సర్పంచ్ దుబ్బని శ్రీకాం త్ను పీఏసీఎస్ డైరెక్టర్ చింతల సునీత శ్రీనివాస్ గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో యువతకు ఆదర్శంగా నిలవాలంటే పారదర్శకతతో, సమన్వ యంతో పాలన సాగించాలని సూచించారు. గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కారానికి కృషి చేయా లని కోరారు. గ్రామ సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ తెలిపారు.

## బల్ల ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఇమ్రాన్ అలీ కలవడం జరిగింది

సూర్య రాజంపేట



రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నూతన ఉప సర్పంచి గా ఎన్నికైన "మీర్ ఇమ్రాన్ అలీ" మరియు షేక్ జమీల్ మన "బల్ల ఆంజనేయులు అనిల్ NRI గారిని ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా బల్ల ఆంజనేయులు నూతన ఉప సర్పంచి గా ఎన్నికైన "మీర్ ఇమ్రాన్ అలీ" కి అభినందనలు తెలియజేశారు ఇందులోభాగంగా మండలం అభివృద్ధి పనుల పట్ల మన బల్ల ఆంజనేయులు గారిని అన్ని విధాలుగా తోడు ఉండి సహాయ సహకారాలు అందించాలని ఉపసర్పంచి మీర్ ఇమ్రాన్ అలీ అడగడం జరిగింది దీనికి బల్ల ఆంజనేయులు NRI యెల్లవేళల రాజంపేట మండలం అభివృద్ధి కి తోడుగా ఉంటానని నా సహకారాలు ఉంటాయని హామీ ఇవ్వడం జరిగింది.

